వివేకానందున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

అడ్డాకులలో వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకద్ర : స్వామి వివేకానందకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్: బహుమతి అందుకుంటున్న అపెక్స్ స్కూల్ విద్యార్థి మైవిష్

హన్వాడ : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఊట్కూర్ : నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మూసాపేట, జనవరి 12 : స్వామి వివేకానందుడి జీవితం ఆదర్శణీయమని పలు వక్తలు అభివర్ణించారు. స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా అడ్డాకుల బస్టాండ్ అవరణలో ఉన్న వివేకాందుని విగ్రహానికి, మూసాపేట మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో ఉన్న విగ్ర హానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో ఆయా మండల నాయకులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జనవరి 12 : స్వామి వివేకానందను సమాజంలోని ప్రతి జ్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ మండ లాధ్య క్షుడు జెట్టి నర్సిం హారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ కాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో స్వామి వివేకానంద విగ్ర హాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్నరెడ్డి, నరేశ్, రవి, ఆశన్న, బద్రీ, భాస్కర్, కృష్ణారెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, జనవరి 12 : స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకోని ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని ఆయా పార్టీల నాయకులు అన్నారు. ఆదివారం వివేకనంద వివేకానం దజు జయంతి సందర్భంగా మండలంలో ని ఆయా గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు.

మరికల్‌లో..

మరికల్, జనవరి 12 : స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోని యువత ముందుకుసాగాలని మరికల్ ఎస్సై రాము అన్నారు. మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన వారోత్సవాల కార్యక్రమాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా వివేకనంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువక మండలి అధ్య క్షుడు శ్రీకాంత్‌రెడ్డి, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరిం చుకొని ఆదివారం మక్తల్ మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి పలువురు నివా ళులర్పించారు. స్వామి వివేకానంద దేశానికి ఎంతో గొప్ప సేవలు అందించారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృష్ణలో..

కృష్ణ, జనవరి 12 : మండలంలోని కున్సి గ్రామంలో ఆదివారం అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో అఖిల పక్షనాయకులు నర్సప్ప, శ్రీనివాసులు, భీమ్, రాము, చందర్, సిద్ధప్ప, మాస్టర్ శ్రీనివాసులు, మహదేవ్, బాలరాజు, శర ణ్పు, హన్మంతు, జంబు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్/నారాయ ణపేట రూరల్, జనవరి 12 : నారాయణపేట పట్టణంలో స్వామి వివేకానందుని జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ పార్కు, వివేకానంద పార్కుల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పీఆ ర్టీయూటీఎస్ జిల్లా అధ్య క్షుడు జనార్దన్‌రెడ్డి, స్థానిక నాయకుడు సలీం వివేకానం దుని విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అదేవి ధంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కు వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా మొత్తం 45మంది రక్తదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, ఆయా పార్టీల నాయకులు చంద్రకాంత్, రతంగ్‌పాండురెడ్డి, నరేశ్, డీఎస్‌వో భానుప్రకాశ్, ఎస్‌వో నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), జనవరి 12 : స్వామి వివేకానంద ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ కౌకుంట్ల మండలా ధ్య క్షుడు చందుగౌడ్ పేర్కొన్నారు. చిన్నచింతకుంట, కౌకుంట్ల మండల కేంద్రాల తోపాటు పలు గ్రామాల్లో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.


నవాబ్‌పేటలో వివేకానందుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు


మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ..


మరికల్‌లో వివేకానంద జయంతిని నిర్వహిస్తున్న నాయకులు

నెల్లికొండిలో వివేకానంద జయంతి వేడుకల్లో గ్రామ యువకులు

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జనవరి 12: సమసమాజ నిర్మాణం కోసం జాతిని మార్గదర్శనం చేసిన స్వామి వివేకానందుడి స్ఫూర్తితో విద్యార్థులు, యువత ముందుకు సాగాలని మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఏబీవీపీ నాయకులు భరత్, అరుణ్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వ హిలచారు. స్వామీ జీ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హన్మంతు, కొండన్ గోపాల్, నర్సింగప్ప, కృష్ణ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ ఆవర ణలో ఉన్న స్వామి వివేకానంద జయంతిని భారత వికాస్ పరిషత్, సుప్ర బాత్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హిలచారు. ముందుగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివేకానందుని జీవిత చరి త్రపై వ్యాచర చన పోటీలు నిర్వహించారు. గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నవాబ్ పేటలో వివేకానంద విగ్రహావిష్కరణ

నవా బ్పేట, జనవరి 12 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ముందు నూతనంగా ప్రతిష్ఠించిన స్వామి వివేకానంద విగ్ర హవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం అఖిల పక్ష పార్టీల నాయకులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే మండలంలోని కొల్లూరు, మరికల్, కూచూర్, కొండాపూర్ తదితర గ్రామాల్లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఇందిరా దేవి, నాయకులు వెంకటయ్య, దుశ్యంత్ రెడ్డి, శ్రీనివాస్, లింగం, తులసీరామ్‌నాయక్, రాంచంద్రయ్య, ఖాజా, రఘు, యాదయ్య, బాలరాజ్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి నిలయాలు సరస్వతీ శిశు మందిరాలు

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, జనవరి 12 : విద్యార్థిలోని అజ్ఞానాన్ని తొల గిచి సంస్కృతి నింపే సంస్కృతిక నిల యాలుగా శిశు మందిరాలు నేటి సమాజంలో విద్యార్థులకు మంచి భవిష్య త్తును అంది స్తున్నాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన సరస్వతి విద్యాపీఠం తెలంగాణ పాల మూరు విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీల ముగింపు కార్య క్రమానికి మాజీ ఎమ్మెల్యే హాజరై విద్యార్థులకు బహుమ తులు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విద్యార్థులను నిర్దేశించి మాట్లాడుతూ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ పాలమూరు, విభాగ్ ఖేల్ ఖుద్ పోటీలు మక్తల్ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహిం చడం, ఎంతో సంతోషాన్ని అందించిందని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖేల్ కూద్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు ఉత్సాహ పడ కూడా, పరాజయం పొందిన విద్యార్థులు నిరుత్సాహ పడ కూడగా గెలు పోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్య క్రమంలో సరస్వతి విద్యాపీఠం ప్రతినిధులు, ఉమ్మడి పాలమూరు జిల్లా పాఠశాలల అధ్యాపక బృందం, విద్యార్థులు, మక్తల్ పట్టణ భారత రాష్ట్ర సమితి అధ్య క్షుడు చిన్నహనుమంతు, నాయ కులు నర్సింహారెడ్డి, సాగర్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

పేదప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం కనిపిస్తుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

దవాఖాన పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్, జనవరి 12 : పేదప్రజల ఆరోగ్యం పట్ల అధికారుల నిర్లక్ష్యం చాలా కనిపిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వార్డులను శుభ్రం చేసుకోవాలని సోయి కూడా లేదని, అధికారుల వార్డుల వారికే శుభ్రం చేసుకుం టున్నారన్నారు. ఆదివారం మహబూ బ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానను సందర్శించారు. దవాఖానలో ఎక్కడా చూసినా చెత్త చెదారం, పాత వాటర్ పైప్‌లైన్, దవాఖానలో పించి చేట్లు పెరి గడంటే మీరేం చేస్తున్నారని దవాఖానలో పనిచేసే శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో వస్తాను దవాఖాన ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని దవాఖాన సూపరిం టెం డెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆనం దగౌడ్, షబ్బీర్ ఆహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, దవా ఖాన సూపరింటెండెంట్ సంపత్‌కుమార్ సింగ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, సీహెచ్‌వో రామునాయక్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువజన దినోత్సవం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 12 : యువతీ యువకులకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానందుడని, ఆయన జీవితం అన్ని తరాల వారికి అనుసరణీయమని పలు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలమూరు యూనివర్సిటీ, టీజీవో, ఏబీవీపీ, తపస్, బాల కేంద్రంతోపాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా స్వామి వివేకానంద చిత్రపటాలకు, విగ్ర హాలకు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వివేకానంద ప్రభోదాలునిత్య నూతనమన్నారు. ముఖ్యంగా యువతకు సానుకూల దృక్పథం అవసరమా, త్రికరణశుద్ధిగా నమ్మి కృషి చేస్తే సాధించాల్సిన లక్ష్యాన్ని చేరు కోవచ్చన్నారు. స్వామి వివేకానంద సూక్తులు ఇప్పటికీ యువతరాన్ని ఉత్తేజపరుస్తాయని టీజీవో జిల్లా అధ్య క్షుడు విజయ్‌కుమార్ అన్నారు. అదేవి ధంగా పాల మూరు యూనివర్సిటీ పీజీ కళా శాలలో నిర్వహించిన యువజ నోత్సవ కార్యక్రమంలో పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి, అధ్యాత్మిక జ్యోతి, భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద గొప్ప ఆదర్శమూర్తి అని కొని యాడారు. వివేకా బాల సంస్కార కేంద్రం, సంస్కృత భారతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయ శంకర్ కాలనీలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ రవీందర్, యాదగిరి, వైస్‌ప్రెసిడెంట్ తానాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగా ధర్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు బృందా దేవి, సెక్షన్ ఆఫీసర్ జానకిరా ములు, సూర్య, సత్యం, శ్రీకాంత్, జగదీశ్, వెంకటేశ్, సంస్కృత భారతి విభాగ్ ప్రముఖ్ వెంక టిరెడ్డి, బాల కేంద్రం నిర్వాహకులు వెంకటరెడ్డి, గీత, శారద, శ్రీలత, వెంక టేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

నారాయ ణపేట, జనవరి 12 : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. మరికల్ మండలం తీలేర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బాలరాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బాలరాజు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న కార ణంగా పార్టీ నుంచి రూ.2లక్షల బీమా మంజూరుకాగా ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మృతుడి భార్య శారదకు బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జనవరి 12 : కౌకుంట్ల మండలం పుట్టపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దొబ్బలి సాయిలు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గ్రామానికి చేరు కొని సాయిలు మృత దేహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండ లాధ్యక్షుడు చందుగౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలను పాటించాలి

మూసా పేట, జనవరి 12 : వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని మహబూబ్‌నగర్ ఎంవీఐ దీప్తి సూచించారు. ఆదివారం ఆమె తన సిబ్బందితో మూసా పేట మండల కేంద్రంలోని వేముల స్టేజీపై ఉన్న ఆంజ నేయస్వామి ఆలయం వద్ద రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వ హిలచి పలు సూచనలు, సల హాలు చేశారు.

కృష్ణలో..

కృష్ణ, జనవరి 12 : కృష్ణ బార్డర్ చెక్‌పోస్టు వద్ద ఏఎంవీఐ రుబినా పర్వీన్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనదారులకు రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హిలచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి జ్కరూ రోడ్డు నియమని బు ధంలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడప కూడదని సూచించారు.

క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులు సన్నద్ధం

- కలెక్టర్ విజయేందిరబోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 12 : ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా క్షేత్రస్థాయి పరి శీలనకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్ విజ యేందిరబోయి సూచించారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆమె మాట్లాడారు. ఈనెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. పథకాలకు సంబంధించి విధి విధానాలు, క్షేత్రస్థాయి పరి శీలన, సభలు, లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై జిల్లా, మండల నోడల్ అధికారులు, తాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయి పరి శీలన, ఈనెల 21 నుం చి 24వరకు అర్హుల జాబితా తయారు చేయడంతో పాటు డేటా ఎంట్రీ 25వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సభలో చదివి వినిపించి అర్హుల జాబితా తయారు చేయాలని, గ్రామ సభల్లో అభ్యంతరాలుంటే స్వీకరించి పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. పథకాల అమలుకు సంబంధించి ఈ నెల 16న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఉమ్మడి జి ల్లాకు చెందిన ఎంపీలు, ఎంఎల్‌సీలు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఏ నర్సిం హులు పాల్గొన్నారు.

అరెస్టు చేయాలి

ధన్వాడ, జనవరి 12 : యాదాద్రి భువన గిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను, అందుకు సహకరించిన నాయకులను వెంటనే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ మండలా ధ్య క్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా వ్యవ హరించి బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. సమావే శంలో నాయకులు సునీల్‌రెడ్డి, మల్లే శ్‌గౌడ్, వెంకటస్వామి, బాలరాజ్, శివారెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మగడ్డతండాలో క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎర్రశేఖర్

జడ్చర్ల, జనవరి 12 : మండలంలోని పోచమ్మగడ్డతం డాలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆదివారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పోచమ్మ గడ్డతం డాలో మార్ గిర్ బంజార ప్రీమియం లీగ్-1 క్రికెట్ పోటీలను నిర్వ హిలచా పోటీలకు ముఖ్య అతి థిగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎర్రశేఖర్‌ను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలలో..

జడ్చర్లలోని వాల్మీ కిగర్‌లో నిర్వ హిలచిన స్వామి వివేకానంద జయంతి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరాటే శ్రీను, పర్యవేది తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట : సమ్మేళనంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 12 : మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని షాషా బ్‌గుట్ట ఉన్నత పాఠశాల పదో తరగతి 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మే శం నిర్వ హిలచారు. సుమారు 3 దశాబ్దాల కిందట తాము చదువుకున్న పాఠశాల పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలు సుకొని బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలలో తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలకు తమవంతు కృషిగా ఆర్థిక సాయం అందజేస్తామని పలు వక్తలు పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు.

మూసాపేటలో..

మూసాపేట, జనవరి 12 : మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004-05 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మే శాన్ని నిర్వ హిలచారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత మళ్లీ అదే పాఠశాలలో ఒకే వేదికపై వారు కలు సుకొని విద్యా బుద్ధులు నేర్పిన అప్పటి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సామూ హిక భోజనాలు చేసి సరదాగ గడిపారు. కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు చెన్న కేవులు, రఘునా థ్‌రెడ్డి, కృష్ణయ్య, సంగీతరాణి, గాయత్రి, శ్రీనివాస్‌రెడ్డి, రామచం ద్రారెడ్డి, పూర్వ విద్యార్థులు కృష్ణయ్య, మహేందర్, వెంకటేశ్, దయాకర్ గౌడ్, గణేశ్‌గౌడ్, నాగరాజు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని దాడులు చేసినా భయపడేది లేదు

సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మక్తల్, జనవరి 12 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నీచ రాజకీయాలతో చేస్తున్న టువంటి దాడులకు భారత రాష్ట్ర సమితి ఎన్నడూ భయపడదని భారత రాష్ట్ర సమితి మక్తల్ నియోజకవర్గ యువజన నాయకుడు నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన మోసాలపై యాదాద్రి భువన గిరి జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిలు ప్రశ్ని స్తుంటే, వారికి సమా ధానం చెప్ప లేక చేతగాని ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల తోనే, భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంపై దాడులకు కాంగ్రెస్ గుండాలు దిగడం ఎంత వరకు సమంజసమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పది సంవత్సరాలపాటు రాష్ట్రం ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, నేడు అరా చూలకు చిరునామాగా మారిందని దుయ్య బట్టారు. ప్రతిపక్ష పార్టీల కార్యాల యాలపై దాడులు చేయడం కాంగ్రెసుకు అలవాటుగా మారిందన్నారు. ఈ నీచమైన సంస్కృతిని మార్చుకోకపోతే భవి ష్యత్తులో తీవ్ర వైప రి ణామాలు చవిచూడాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి వస్తుందని హెచ్చరించారు. సమావే శంలో బీఆర్ఎస్ నాయ కులు సాగర్, సాధిక్, శివారెడ్డి, కురు మూర్తి, భాస్కర్, నర్సింహులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మిడ్జిల్, జనవరి 12 : క్రీడల్లో గెలు పోట ములు సమానంగా తీసుకోవాలని ఎస్సై శివనా గేశ్వర్ నాయుడు అన్నారు. అదివారం మండల కేంద్రంతోపాటు వాడ్యాల్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివా సులు, విజయ్, వెంకటయ్య, చంద్రగౌడ్, సుకుమార్, శంకర్, రషీద్ పాల్గొన్నారు.

పాలమూరు వాసికి ఉత్తమ సేంద్రియ రైతు పురస్కారం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 12 : మహబూ బ్‌నగర్ జిల్లా వాసి జ్ఞానేశ్వర్‌రెడ్డికి ఉత్తమ సేంద్రియ రైతు పురస్కారం వరించింది. ఆది గురు భారత సంఘం(ఏబీస్) ఆధ్వర్యంలో రాణి రుద్రమా దేవి ఉత్తమ సేంద్రియ రైతు పురస్కారాలు, ఓరుగల్లు-2025 ప్రక టించారు. ఇందులో భాగంగానే ఉత్తమ సేంద్రియ రైతు విభాగం కేటగిరిలో మహబూ బ్‌నగర్ గ్రామీణ మండలంలోని కోటకదిర గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్‌రెడ్డికి ఈ అవార్డును ఆదివారం వరంగల్ శివనగర్ శ్రీరామాలయం కల్యాణ మండపంలో వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రకృతి వ్యవసాయం, బయో ఎంజైమ్ నిపుణురాలు సునందా చేతుల మీదుగా అంద జేశారు. కార్యక్రమంలో ఏబీఎస్ ఫౌండర్ గోపి మాధవ, ఉత్తమ సేంద్రియ, మిద్దెతోటల రైతులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నారాయణపేటరూరల్, జనవరి 12 : పేట మండల పరిధిలోని అభంగాపూర్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామ యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆదివారం పేట డీఎస్పీ లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్ర పటానికి డీఎస్పీ లింగయ్య, సీఐ శివశంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడకారులను పరిచయం చేసుకున్నాడు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేటరూరల్, జనవరి 12 : ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేట ఎస్సై వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున కొత్త బస్టాండ్‌లో చోరీ పట్ల ప్రయా ణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.